29 నుంచి గీతా జ్ఞాన యజ్ఞం, భాగవత కథా సప్తాహం

రామంతాపూర్,ఫిబ్రవరి 25: ఈనెల 29 నుంచి గీతా జ్ఞాన యజ్ఞం ,భాగవత కథా సప్తాహం దేవుని అల్వాల్‌లోని బాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు రమేశ్‌గుప్తా తెలిపారు. ఏడు రోజులు ఉదయం మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, పురుష సూక్తములతో అభిషేకం ఉంటుందన్నారు. సాయంత్రం 5 నుంచి రాత్రి 8 గంటల వరకు బ్రహ్మశ్రీ శాస్త్రుల రఘురామ శర్మ చే భాగవతా కథా ప్రవచం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ శాఖామాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శ్రీగురు మదనానంద శారదా పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతీ స్వామి , పలువురు ప్రముఖులు హాజరుకానున్నారన్నారు. వివరాలకు 9440240881కు సంప్రదించాలన్నారు.

నేడు మహన్యాస పూర్వక రుద్రాభిషేకం

కీసర, ఫిబ్రవరి 25: కీసరగుట్ట ఆలయంలో సోమవారం గర్భాలయంలో స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ నాగలింగం శర్మ, ఈఓ నరేందర్ తెలిపారు. అదే విధంగా ఆదివారం సెలవుదినం కావడంతో కీసరగుట్ట భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని మొక్కులను తీర్చుకున్నారు.

నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి

- బస్తీల్లో ఉప్పల్ ఎమ్మెల్యే 'బండారి' పర్యటన
- సమస్యలు ఏకరువు పెట్టిన స్థానికులు
- పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం


ఉప్పల్: ఓయూ క్యాంప్ బస్తీవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, ఫిబ్రవరి 25: నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. హబ్సిగూడ డివిజన్‌లోని ఓయూ క్యాంప్ బస్తీల్లో ఆదివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో పర్యటిస్తూ స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యుత్, నీటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి కాలనీవాసులు తీసుకువచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్యలను సత్వరం పరిష్కరించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కాలనీలో సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు డా.బీవీ.చారి, సోమిరెడ్డి, మాజీ కౌన్సిలర్ లమీనారాయణ, కైలాస్‌పతి, యాదగిరి, శంకర్, యూసప్, బాబా, అమర్, అబ్దుల్లా, నేతలు పాల్గొన్నారు.

పరామర్శ..

నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తండ్రి విఠల్ సిద్ధాంతి ప్రథమ వర్ధంతి కార్యక్రమం వలిగొండలో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరైనారు. ఈసందర్భంగా విఠల్ సిద్ధాంతి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో సాయిజెన్ శేఖర్, శ్రీనివాస్, మహాలక్ష్మి, రవీంద్ర, రమ్య, నర్మద, దశరథ పాల్గొన్నారు.

ట్రస్టు సేవలు అభినందనీయం

కాప్రా/మల్లాపూర్: మహిళలకు జీవనోపాధి కోసం కుట్టు శిక్షణ ఇస్తున్న హెచ్‌బీకాలనీ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మీర్‌పేట్ హౌజింగ్‌బోర్డ్‌కాలనీలో ట్రస్ట్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన 50 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్‌లను పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే,స్థానిక కార్పొరేటర్ జే.ప్రభుదాస్ ముఖ్యఅతిథులుగా విచ్చేసి కుట్టుమిషన్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గం బీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎంకే బద్రుద్దీన్, సంస్థ ప్రతినిధులు అఫ్సర్, రహమాన్, గౌస్, కాప్రాడివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నేరాల అదుపునకు సీసీ కెమెరాలు దోహదం

చర్లపల్లి: నేరాలు అదుపు చేయడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని నాగార్జుననగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎమ్మెల్యే బండారి,స్థానిక ఎస్సై ఉపేందర్‌యాదవ్, సీసీ కెమెరాల దాత మంత్రి లక్ష్మణ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు నర్సింగ్ ముదిరాజ్, అప్పారావు, డైరెక్టర్ తిరుపతియాదవ్, విజయ భాస్కర్, విష్ణు, సాయిప్రసాద్, సాయికుమార్, జగన్మోహన్‌రెడ్డి, రామబ్రహ్మం, లక్ష్మికాంతయ్య, శ్రీశైలం, నరేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, గోపాల్‌యాదవ్, సయ్యద్‌సాదిక్, యాదగిరి, వెంకటేశ్, కరుణాకర్, సాయి, వెంకటేశ్, బీఆర్ఎస్ నాయకులు మహేశ్‌గౌడ్, అనిల్, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేశ్‌గౌడ్, సాయికిరణ్‌గౌడ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ 'భగీరథ' నీటిని అందిస్తాం..

మిషన్ భగీరథ నీటిని ప్రారంభిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత వజ్రేశ్‌యాదవ్

జవహర్‌నగర్, ఫిబ్రవరి 25: ఇంటింటికీ మిషన్ భగీరథ నీటిని అందజేస్తామని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వజ్రేశ్(జంగయ్య)యాదవ్ అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని 28వ డివిజన్‌లో మిషన్ భగీరథ నీటిని కార్పొరేటర్ నిహారికగౌడ్, మాజీ సర్పంచ్ శంకర్‌గౌడ్‌లతో కలిసి ఆదివారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు శ్వేతారాజు ముదిరాజ్, దయాకర్‌చారి, చంద్రశేఖర్, చెన్నారెడ్డి, స్వామి, రాజు, యాకచారి, 28డివిజన్ వాసులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న మేయర్ బుచ్చిరెడ్డి, తదితరులు

బోడుప్పల్, ఫిబ్రవరి25: బోడుప్పల్ బల్దియాలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు నగర మేయర్ సామల బుచ్చిరెడ్డి తెలిపారు. ఆదివారం నగరపరిధిలోని 11వ డివిజన్ తిరుమల మెడోస్ కాలనీలో రూ.30లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను ఆయన స్థానిక కార్పొరేటర్ కొత్త శ్రీవిద్యచక్రపాణిగౌడ్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, చక్రపాణిగౌడ్, సంతోష్‌రెడ్డి, శ్రీనివాస్, స్వప్న, పాండురంగ, శేఖర్‌రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాలి నడకన శ్రీశైలానికి శివ స్వాములు

మేడ్చల్ మండలంలోని రావల్‌కోల్ గ్రామ శివ మాలధారులు ఆదివారం శ్రీశైల శివక్షేత్రానికి కాలినడకన బయలుదేరి వెళ్లారు. గురుస్వామి వెంకటేశ్, శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో గ్రామ శివాలయం నుంచి సుమారు 21 మంది శివ స్వాములు పాదయాత్రగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ వైస్ ఎంపీపీ వెంకటేశ్, శివ మాలధారులు పాల్గొన్నారు.

– మేడ్చల్ రూరల్, ఫిబ్రవరి 25

మేడ్చల్ -మల్కాజిగిరికి మెట్రో సౌకర్యం కల్పించాలి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 25 : మేడ్చల్ మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలకు మెట్రో వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేయాలని బీజేపీ మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. బీజేపీ చేపట్టిన విజయ సంకల్ప యాత్ర సందర్భంగా ఆదివారం యాప్రాల్‌లో బీజేపీ నాయకులు, కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎన్నడూ లేని విధంగా మహిళా శక్తిని ఆర్థిక శక్తిగా ప్రధాని మోదీ మార్చి బలోపేతం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరా రు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ చాడ సురేశ్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు హరీశ్‌రెడ్డి, బీజేపీ స్టేట్ జనరల్ సెక్రటరీ వెంకటేశ్, బీజేపీ నాయకులు డాక్టర్ మల్లారెడ్డి, విక్రమ్ రెడ్డి, శ్రీనివాస్, వెంకటేశ్, ధనలక్ష్మి, డాక్టర్.సత్యనారాయణ, లక్ష్మణ్‌గౌడ్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ట్రాఫిక్ ఏసీపీ వెంకట్ రెడ్డి

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

మేడ్చల్, ఫిబ్రవరి 25 : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఏసీపీ వెంకట్ రెడ్డి సూచించారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం ట్రాఫిక్ నిబంధలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలకు ప్రధాన కారణం నిబంధనలు పాటించకపోవడం వల్లే అన్నారు. బైక్ నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, త్రిపుల్ రైడింగ్ చేయొద్దని సూచించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ నర్సింహారెడ్డి, సీఐ నాగేశ్వర్ రావు, కార్యదర్శి త్రిశూల్ రెడ్డి పాల్గొన్నారు.

పోచమ్మ తల్లికి పూజలు

రామంతాపూర్,ఫిబ్రవరి 25: హబ్సిగూడ డివిజన్ పరిధిలోని రాంరెడ్డినగర్‌లో ఇటీవల నూతనంగా నిర్మించిన పోచమ్మ ఆలయంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి,బోడుప్పల్ కార్పొరేటర్ రఘుపతి రెడ్డి,రవీందర్‌రెడ్డి,శివ,కృష్ణ,ధనలక్ష్మి,రాంరెడ్డినగర్ కాలనీ అధ్యక్షులు సత్యనారాయణగౌడ్,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌కోశాధికారి నాగరాజు,బీజేపీ నాయకులు లక్ష్మణ్,మల్లేశ్,వెంకటేశ్, పూజారి శంకర్‌శర్మ,సత్యనారాయణ,నిమ్మల నారాయణ,మహేశ్,కృష్ణ,నరేందర్‌రాజుతదితరులు పాల్గొన్నారు.


పోచమ్మ తల్లికి పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి, తదితరులు

నూతన కార్యవర్గం

కీసర, ఫిబ్రవరి 25: కీసరలోని చంద్రగిరి కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం కాలనీసంక్షేమ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. చంద్రగిరి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా బి. శ్రీనాథ్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కె. గణేశ్, ఎస్. లక్ష్మారెడ్డి, కార్యదర్శిగా వీఆర్‌సీ అచ్చినేని, సంయుక్త కార్యదర్శిగా ఎస్. రవీంద్రనాథ్, ఎ. మహేశ్వరీ, కోశాధికారిగా విశాల్ యాదవ్‌లను ఎన్నుకున్నారు.

మృతదేహం లభ్యం..

మేడ్చల్, ఫిబ్రవరి 25 : మేడ్చల్ పట్టణంలోని ఎల్ఎన్ లిక్వియర్ మార్ట్ ఎదుట గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభించింది. అతడి వయస్సు దాదాపు 35 ఏండ్లు ఉంటుంది. ఆచూకీ తెలిసిన వారు మేడ్చల్ పోలీసులకు సంప్రదించాలని సీఐ సత్యనారాయణ సూచించారు. 9490617160, 8712568146 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

మన్ కీ బాత్‌లో డీపీఎస్ విద్యార్థులు

ఉప్పల్, ఫిబ్రవరి 25 : నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఆదివారం మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ప్రసారం చేశారు. ఈ సందర్భంగా పల్లవి గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ చైర్మన్ మల్క కొమురయ్య, సీనియర్ ప్రిన్సిపాల్ సునీతారావు, విద్యార్థులతో కలిసి కార్యక్రమాన్ని వీక్షించారు.

అంబేద్కర్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలి

ఘట్‌కేసర్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి

ఘట్‌కేసర్,ఫిబ్రవరి25: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను యువతకు ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి అన్నారు. ఆదివారం ఘట్‌కేసర్‌లో ప్రబుద్ధ భారత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ప్రబుద్ధ భారత్ ప్రతినిధి అరుణ్ కుమార్,అంబేద్కర్ సంఘాల నేతలు పాల్గొన్నారు.

అలరించిన హిందుస్థాని గాత్ర వేణువాదన విభావరి

హిందుస్థాని గాత్ర వేణువాదన విభావరిలో పాల్గొన్న కళాకారులు

రామంతాపూర్,ఫిబ్రవరి 25 : శ్రీపండిత్ నారాయణ్‌రావు పంత్ సంగీత అకాడమీ తత్వ ఆర్ట్స్ హైదరాబాద్ వారిచే నిర్వహించబడ్డ హిందుస్థాని శాస్త్రీయ గానం ,వేణునాద విభావరి శ్రోతలను ఎంతోఆకట్టుకుందని ప్రముఖ తబలిస్టు వినోద్ ఆదివారం రామంతాపూర్‌లో తెలిపారు. నగరంలోని భద్రుకా కాలేజీ అడిటోరియంలో బెంగళూర్‌కు చెందిన పండిత్ రాఘవేంద్ర గుడిచే హిందుస్థాని కిరాణ ఘరానాశైలి గాత్ర కచేరి సైతం అలరించిందన్నారు. యమన్ రాగం చే ప్రారంభించి పీలు రాగంతో ముగించారన్నారు. అనంతరం హైదరాబాద్ కు చెందిన డాక్టర్ రమాకాంత్ కట్టి శాస్త్రీయ వేణువాదన జోగ్ రాగంతో అందరిని ఆకట్టుకుందన్నారు. సీనియర్ హిందుస్థాని శాస్త్రీయ గాయకులు డాక్టర్ పండిత్ మనూర్ భీమ్ సేన్ గారిని గాత్రనిధి బిరుదుతో ఘనంగా సత్కరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోతబల శ్రీహరిజిత్‌సింగ్,విజయపాంచల్,ఉపకార్‌గోడబోలె, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ పావనీ జంగయ్య యాదవ్

ఘట్‌కేసర్,ఫిబ్రవరి 25: క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడుతాయని ఘట్‌కేసర్ చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్ అన్నారు. మున్సిపాలిటీలోని 6వ వార్డులో మున్సిపాలిటీ నిధులు రూ.3లక్షలతో ఏర్పాటు చేసిన చిన్న పిల్లల క్రీడా ప్రాంగణాన్ని ఆదివారం ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నస్రిన్ సుల్తానా,ఆంజనేయులు గౌడ్,జాంగీర్,నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా మల్లికార్జున స్వామి కల్యాణం



మల్లికార్జున స్వామివారి కల్యాణోత్సవం ఘనంగా జరిగింది. ఆదివారం అల్వాల్ సర్కిల్ పాకాలకుంటలోని మల్లికార్జున స్వామివారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణ చేశారు.

– మల్కాజిగిరి, ఫిబ్రవరి 25

సీనియర్ సిటిజన్స్‌కు సౌకర్యాలు కలిస్తాం..

పీర్జాదిగూడ, ఫిబ్రవరి25: సీనియర్ సిటిజన్స్‌కు సౌకర్యాలు కల్పిస్తామని పీర్జాదిగూడ నగర మేయర్ జక్క వెంకట్‌రెడ్డి తెలిపారు. ఆదివారం 1వ డివిజన్ పరిధి ఏవీఇన్నోఫ్రైడ్‌లో జరిగిన సీనియర్ సిటీజన్ వార్షిక సాధారణ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు.వృద్ధుల కోసం డేకేర్ సెంటర్‌తో పాటు పుస్తక పఠనం, క్యారమ్, చెస్ మొదలైన ఇండోర్ ఆటలను ఆడుకోవడానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం నిర్వహించిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన సీనియర్ సిటీజన్స్‌కు ఆయన జ్ఞాపికలను, సర్టిఫికెట్లను అందజేశారు.

సకాలంలో పన్నులు చెల్లించాలి

జవహర్‌నగర్, ఫిబ్రవరి 25: ఇంటి పన్నులు సకాలంలో చెల్లించి అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి సూచించారు. ఆదివారం కార్పొరేషన్‌లోని పలు కాలనీల్లో ఇంటింటికీ తిరుగుతూ పన్నులు చెల్లించాలని ప్రజలకు కమిషనర్ వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పన్ను వసూళ్లలో అధికారులు అలసత్వం ప్రదర్శించరాదని, లక్ష్యాన్ని చేరుకుని కార్పొరేషన్‌ను రాష్ట్రంలోనే ఆదర్శం నిలుపుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది శ్రీనివాస్‌రెడ్డి, శ్రీదేవి, విజయ్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

మేడ్చల్, ఫిబ్రవరి 25: దేవరయాంజాల్‌లో ఆదివారం సాయిగీతాశ్రమం సాయికుమార్ బాబా ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని తూంకుంట మున్సిపాలిటీ 11వ వార్డు కౌన్సిలర్ నర్సింగ్ రావు గౌడ్ ప్రారంభించారు.కార్యక్రమంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, మున్సిపాలిటీ కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు సాయి మనీష్, సాయిగీతా ఆశ్రమం మేనేజర్ శ్రీనివాస్, డాక్టర్లు చంద్రకుమారి, రాహుల్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్య పరిరక్షణకు కృషి:ఎమ్మెల్యే మర్రి

మల్కాజిగిరి: వెస్ట్ శ్రీకృష్ణానగర్‌నగర్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, ఫిబ్రవరి 25: పేదల ఆరోగ్య పరిరక్షణ కోసం కృషి చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మల్కాజిగిరి డివిజన్ వెస్ట్ శ్రీకృష్ణానగర్ కాలనీలో ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ మల్కాజిగిరిలో ప్రభుత్వ ఏరియా దవాఖానలో పూర్తి స్థాయి వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. బస్తీ దవాఖానల ద్వారా పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందజేస్తున్నామన్నారు. ఉచిత వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, బాలకృష్ణ, అర్జున్ దీన్‌దయాల్, మచ్చేందర్ యాదవ్, రావుల అందజయ్య, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అండగా ఉంటా

నేరేడ్‌మెట్ : క్రీడాకారులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం ఆర్కేపురంలోని కేకే వారియర్ థైక్వాండో అకాడమీలో కలర్ బెల్ట్ ప్రమోషన్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ఎమ్మెల్యే మర్రి ముఖ్య అతిథిగా హాజరై పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు కలర్ బెల్ట్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కోచ్ సుహాసిని, హరీశ్, నాయకులు హన్మంతరావు, అంజయ్య, ఉపేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్, సాయికృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌కు గద్దర్ అవార్డును అందిస్తున్న ప్రముఖులు పృథ్వీరాజ్, తదితరులు

గద్దర్ అవార్డు ప్రదానం

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 25 : ప్రముఖ సంఘ సేవకులు గౌతంనగర్ డివిజన్ మల్లికార్జునగర్‌కు చెందిన శ్రీనివాస్‌కు ప్రజా గాయకుడు గద్దర్ అవార్డు పరించింది. ఈ మేరకు ఆదివారం నగరంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహనీయుల అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటుడు పృథ్వీరాజ్, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ, సముద్రాల వేణుగోపాలచారి హాజరై శ్రీనివాస్‌కు ప్రజా గాయకుడు గద్దర్ అవార్డును అందజేశారు.

మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు షురూ..

కీసర, ఫిబ్రవరి 25: కీసరలోని భ్రమరాంబ కేతమ్మ, మల్లికార్జునస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈనెల 25 నుంచి 27 వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయని యాదవ సంఘం సభ్యులు, నిర్వాహకులు తెలిపారు. ఆలయంలో గంగతెప్ప,దేవుని ఊరేగింపు వంటి కార్యక్రమాలు నిర్వహించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 25 : నాగారం మున్సిపాలిటీ 5వ వార్డులోని శివ సాయి ఎన్‌క్లేవ్‌లో సీసీ రోడ్డు పనులను చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్ ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అన్నంరాజు లావణ్యశ్రీనివాస్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వేసవిలో విద్యుత్ సమస్యలు రాకుండా చర్యలు

సమావేశంలో మాట్లాడుతున్న డీఈ సుచేందర్‌నాథ్

మల్కాజిగిరి, ఫిబ్రవరి 25: వేసవిలో విద్యుత్ సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటామని డీఈ సుచేందర్‌నాథ్ అన్నారు. ఆదివారం సికింద్రాబాద్ పరిధిలోని ఫ్యూజ్ కాల్ ఆఫీస్, సీబీడీ, ఆపరేషన్స్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈ సుచేందర్‌నాథ్ మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో కొరతలేదని, అధికారులకు తెలవకుండా ఎట్టిపరిస్థితిలోను విద్యుత్ సరఫరాను నిలిపివేయవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితులో విద్యుత్ సరఫరాను నిలిపివేయాల్సి వచ్చినప్పుడు ఉన్నతాధికారులకు ముందస్తుగా సమాచారం ఇవ్వాలని అన్నారు. వినియోగదారుల నుంచి వచ్చిన ప్రతి ఫోన్ కాల్‌కు సిబ్బంది జవాబుదారిగా ఉండాలని సూచించారు. వినియోగదారులకు విద్యుత్ సమస్యలు ఉంటే సబ్ స్టేషన్ సిబ్బందికి ఫోన్ ద్వారా తెలపాలని కోరారు. ఏవైనా సమస్యలు ఉంటే సికింద్రాబాద్ డీఈ సెల్ నంబర్ 7901093574, సీబీడీ ఏడీఈ 7097878986, సీబీడీ 9491297235, లాల్‌బజార్ సబ్ డివిజన్ పరిధిలో ఏడీఈ 9440812847, ఏఈ లాల్‌బజార్ 9440812905, ఏఈ ఆర్‌పీ నిలయం 9440812904, ఏఈ అల్వాల్ 8985560725, ఏఈ బొల్లారం 9440812906లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ రామానుజా చార్యులు, ఏఈలు నరేశ్‌రెడ్డి, జగదీశ్, భరత్, వంశీధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ERRATA PUBLIC NOTICE

This Errata Public Notice is in pursuance to Public Notice Dt. 17-07-2023 on behalf of my client **Sara Surender** wherein it was inadvertently mentioned that injunction order was granted in IA No. 353/2023 in OS No. 101 of 2023 and it is now clarified that the said wordings were due to typographical error and there is no Injunction Order as Stated but the said IA seeking injunction from alienating the property stated therein is pending adjudication before the Hon'ble XIX SENIOR CIVIL JUDGE Secunderabad. In order to correct the mistake crept in public notice dt. 17-07-2023 published in this newspaper, the present ERRATA is being Published for the information of general Public.

Sd/- **GANJI SAI KUMAR**, Advocate,
Off @ 12-1-1640/1, Shanthinagar,
North Lalaguda, Secunderabad-17.
Cell No. 9666288080

IN THE COURT OF THE HON'BLE I JUNIOR CIVIL JUDGE ::CITY CIVIL COURTS:: AT :SECUNDERABAD
OS NO. 641 / 2020

Between:
State Bank of India
Retail Assets Central Processing Centre, SARC Wing, Patny Centre, Secunderabad, Rep. by its Manager
... Plaintiff
AND
Mr.Upparpally Srinivas ... Defendants
To
Mr. Upparpally Srinivas S/o Upparpally Narayana, Aged about 31 years, R/o 14-191, Sai Nagar Colony, Chowdariguda, NR Sai Baba Temple, Ghatkesar, Telangana - 500088.

Take notice that the above named plaintiff instituted the suit against you for recovery of **Rs. 3,05,628-00Ps.** You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions on **27-03-2024** at 10.30 AM. Take notice that in default of your appearance the suit will be heard and decided in your absence.

// By Order of the Court //
Ms. D.K Lakshmi Kumari,
Manikanta Paradise Apartment, Dwarakanagar, Phase-II, Uppal, Hyderabad, Pin Code - 500039.
Counsel For Plaintiff